www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

పిహెచ్‌సిల వైద్యులు సమ్మెకు సన్నద్ధం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ తరఫున సోమవారం కలెక్టర్‌కు తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలని, టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50 శాతం, ట్రైబల్ అలవెన్స్ మంజూరు, నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు రూ.5000 అలవెన్స్, నేటివిటీ, అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం, వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు, వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలి, విషపూరితమైన పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విఆర్‌ఎల వెట్టి చాకిరి

- అరకొర జీతాలు..
- ఉద్యోగోన్నతులు కరువు
- కారుణ్య నియామకాలు లేవు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

నిరసన తెలుపుతున్న విఆర్‌ఎలు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గ్రామాల్లో భూమి పన్నుల వసూళ్లు నుంచి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో అమలు చేయడం, గ్రామ సభలు ఏర్పాట్లు చేయడం, హత్యలు జరిగినా, ప్రమాదాలు సంభవించినా గ్రామ రెవెన్యూ సహాయకుల పాత్ర చాలా కీలకం. కొత్తగా విస్తరిస్తున్న జాతీయ రహదారుల పనుల రోడ్ల కొలతలు, రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాల ద్వారా వీరు వెట్టి చాకిరీ చేస్తున్నారు. అయినా ప్రభుత్వం విఆర్‌ఎల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని గ్రామాల్లో 2,300 మంది విఆర్‌ఎలు విధులు నిర్వహిస్తున్నారు. సుమారు మరో 300 మంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయించడంలో, అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడంలోనూ వీరే ప్రధాన పాత్ర వహిస్తారు. కొన్ని చోట్ల అధికారుల సొంత పనులు కూడా చేయాల్సి వస్తుంది. ఉదయం 8 గంటల నుంచి ఒక్కోసారి రాత్రి 12 గంటల వరకూ పనులు చేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. అయితే ఇన్ని పనులు చేస్తున్న విఆర్‌ఎలకు కనీస వేతనాలు అమలు కావడం లేదు.

పే స్కేల్ కోసం ఎదురుచూపులు

కేవలం గౌరవ వేతనంపై ఆధారపడి విఆర్‌ఎలు కుటుంబాలను పోషించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.3 వేలు గౌరవ వేతనం ఉండేది. ఆయన దానిని రూ.6,500కి పెంచారు. ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.10,500 చేశారు. డిఎ రూ.100 నుంచి రూ.300కి పెంచారు. గత పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరి వేతనాలను పెంచకపోగా డిఎను కుదించారు. 18 నెలల కాలానికి తిరిగి రూ.10,500 వీరితో ప్రభుత్వానికి కట్టించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తమకి పే స్కేలను అమలు చేయాలని, పూర్తి కాలపు సిబ్బందిగా నియమించాలని, రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఉద్యోగోన్నతులు కల్పించాలనే తదితర డిమాండ్లు విఆర్‌ఎల నుంచి వినిపిస్తున్నాయి. అంటెండర్, వాచ్‌మెన్, ఉద్యోగోన్నతుల కోటాను 20 శాతం నుంచి 30 శాతంకు పెంచుతామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. మట్టి ఖర్చులను రూ.15 వేలకు పెంపుదల చేస్తామని హామీలు గుప్పించింది. పార్ట్ టైమ్ గౌరవవేతనంతో పనిచేస్తున్న విఆర్‌ఎలు పని భారంతో తీవ్రంగా సతమతం అవుతున్నారు. విధుల నిర్వహణలో దూర గ్రామాలకు వెళ్లి రావాల్సి ఉంటుంది. అనారోగ్యం, వృద్ధాప్యంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దశల వారీ ఆందోళన

డిమాండ్ల సాధన కోసం విఆర్‌ఎలు దశల వారీగా ఆందోళన సాగిస్తున్నారు. ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో ఈ నెల 18, 19 తేదీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసి తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. 20వ తేదీన డివిజనల్ రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నా చేసి ఆర్‌డిఒలకు వినతిపత్రాలు అందించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అధికారులకు మరోసారి వినతిపత్రాన్ని అందజేశారు.

సమస్యలపై నిర్లక్ష్యం తగదు

అనేక ఏళ్లగా రెవెన్యూ కార్యాలయాలు, గ్రామాల్లో సేవలు అందిస్తున్నాం. గత ప్రభుత్వాలు అరకొర వేతనాలు పెంచినప్పటికీ ఇతర సమస్యలు ఏవి పరిష్కరించ లేదు. గతంలో మాకు చంద్రబాబు సమయంలోనే గౌరవ వేతనాలు పెంచారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాబట్టి కనీస వేతనాలు ఇవ్వాలి.

-వి.సత్యనారాయణ, విఆర్‌ఎ, కాజులూరు

ధరలతో ఇబ్బందులు

ఇప్పటికే పెరుగుతున్న ధరలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వెట్టి చాకిరీ చేస్తున్నా పనికి తగ్గ ఫలితం దక్కడం లేదు. కనీస వేతనాలు ఇస్తామంటున్న ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఇప్పటికైనా వేతనాలను పెంచాలి.

-అప్పల స్వామి, విఆర్‌ఎ, పిఠాపురం

నామినీలను నియమించాలి

తక్షణమే పేస్కేల్ అమలు చేయడంతో పాటు నామినీలను విఆర్‌ఎలుగా నియమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉద్యోగోన్నతులు, కారుణ్య నియామకాలు చేపట్టాలి. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే ఉద్యమ బాట తప్పదు.

-తాతపూడి రాజు, విఆర్‌ఎ, కాజులూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ సన్నాహక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఈ సీజన్‌లో 5.31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, అందులో 4 లక్షల మెట్రిక్ టన్నులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని గత ఖరీఫ్‌లో 2.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. అక్టోబర్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. గ్రేడ్-ఎ రకం ధాన్యానికి రూ.2,389 (100 కేజీలకు), సాధారణ రకం ధాన్యానికి రూ.2,369 (100 కేజీలకు) కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకూ 74 శాతం పంట నమోదు పూర్తయిందని, మిగిలిన నమోదు తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు కెవైసి తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, ఆర్‌డిఒలు ఆర్.కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, సివిల్ సప్లయి డిఎం టి.గణేష్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల జెఎసి బైక్ ర్యాలీ

రాజమహేంద్రవరం : ఎపి పవర్ ఎంప్లాయిస్ జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం ఇపిడిసిఎల్ సర్కిల్ ఆఫీస్ దగ్గర నుంచి కోటిపల్లి బస్టాండ్, ఆల్కట్ గార్డెన్స్, బాలాజీపేట మీదుగా బొమ్మూరు కలెక్టర్ ఆఫీస్ వరకూ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలు సానుకూలంగా పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీలో జెఎసి చైర్మన్ వివిఎస్.నాగేశ్వరరావు, కో చైర్మన్ పి.రామారెడ్డి, డివిజన్ చైర్మన్ ఎం.శ్రీనివాస్, డివిజన్ కన్వీనర్ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆర్‌టిసి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎపిఎస్‌ఆర్‌టిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరామ్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో సోమవారం స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెండర్లలో పేర్కొన్న వేతనాలు కూడా కార్మికులకు అందకుండా కోతలు విధిస్తున్నారని తెలిపారు. జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోలలో కూడా ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. కార్మికులు పోరాడిన దగ్గర కనీస వేతనాలు చెల్లిస్తున్నారని, లేని దగ్గర వేతనాలలో కోతలు పెడుతున్నారని తెలిపారు. అద్దె బస్సు యజమానులు కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలలో కోతలు విధిస్తే అంగీకరించబోమని స్పష్టం చేశారు. అనంతరం ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించడంపై టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి తలారి మూర్తి కృతజ్ఞతులు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వంగా పన్నుల భారం తగ్గించాలి ప్రజల జీవన ప్రమాణంలో ధరల తగ్గింపుతో సామాన్యులకు కూడా అన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచనతో రాష్ట్రంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వం పన్నుల భారం తగ్గించే దిశగా చర్యలు తీసుకుందని తెలిపారు.

పరామర్శిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి

పలువురికి వెంకటలక్ష్మి పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. సీతానగరంలో ఇటీవల మరణించిన నల్ల సతీష్, ఉడంపతి సత్యనారాయణ, దేవగుప్తపు వీర్రాజు, అంచురి అంజిబాబు, పేరిచర్ల సూరపురాజు, యేపుగంటి ఆది కుటుంబాలను ఆమె సందర్శించారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కార్టూ'నిజం'



పోలీసు పిజిఆర్‌ఎస్‌కు 40 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సోమవారం పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం కార్యక్రమానికి 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి ఎవి.సుబ్బరాజు పాల్గొని అర్జీలను స్వీకరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ మహా ప్రోగ్రాం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో పెరవలి, ఖండవల్లి, ముక్కామల, ఉసులుమర్రు, అజ్జరం, కానూరు అగ్రహారం, నడిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ మహా ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ ఇ.తేజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలందరికీ ఆటపాట కథ ద్వారా వాళ్ళని సంసిద్ధులను చేయడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హసీనా, వి.సరోజిని పాల్గొన్నారు.

మహా అన్నదానం

ప్రజాశక్తి-కడియం

కడియం శివాలయం సమీపంలో సోమవారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశివపుత్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి నిర్వహించి అన్నదానం నిర్వహించామన్నారు. సుమారుగా 8000 మంది అన్నదానంలో పాల్గొన్నారని తెలిపారు.

నేటి నుంచి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - సీతానగరం

నేటి నుంచి 26 వరకు మండలంలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ భారతి తెలిపారు. నవంబర్ 23, 25న బొబ్బిల్లంక సచివాలయంర, నవంబర్ 24న మిర్తిపాడు గ్రామ సచివాలయం, నవంబర్ 26న ముగ్గళ్ళ గ్రామ సచివాలయంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా ప్రజలు తమ ఆధార్ కార్డులకు సంబంధించిన సేవలను పొందవచ్చని కోరారు.

10 గంటల పని విధానంపై నిరసన

ప్రజాశక్తి - నిడదవోలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 10 గంటల పని విధానం అమలుకు బిల్లు ఆమోదించడాన్ని నిరసిస్తూ బిల్డింగ్ పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా నిర్వీర్యం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వత్తాసు పలుకుతూ తెచ్చిన 10 గంటల పని విధానం, మహిళలు రాత్రి షిఫ్టుల్లో పని చేసేలా అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పి.చినబాబు, యు.ప్రభాకర్, శేఖర్, నేతాజీ, సత్యానందం, సురేష్ పాల్గొన్నారు.

ఉపాధి నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -కొవ్వూరు

చట్ట విరుద్ధంగా ఉపాధి హామీ నిధులతో ఒక ప్రయివేటు పరిశ్రమకు రహదారి నిర్మించడంపై పనులకు పరిపాలనా ఆమోదం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వీరమల్ల నారాయణ కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న చట్ట విరుద్ధంగా రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయింపుపై ప్రజాశక్తి దినపత్రికలో 'పక్కా దారి- నిధులు పక్కదారి' కథనం ప్రచురితమైన విషయం విదితమే. అడ్మినిస్ట్రేటివ్ మంజూరులో పేర్కొన్న 22, 23, 24, 25లో పేర్కొన్న పనులను పరిశీలించాలని వైస్ ఎంపిపి కలెక్టర్‌ను కోరారు. ఈ పనులకు గ్రామసభలో ప్రతిపాదించకుండా పరిపాలన ఆమోదం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. దేచెర్ల సమీపంలో ఈ రోడ్డు నుంచి 800 మీటర్లు పొడవునా ఒకే రోడ్డుకు నాలుగు పేర్లు మార్చి నాలుగు పనులుగా విభజించి ప్రతిపాదించి ఆమోదం పొందారని తెలిపారు. ఉపాధి హామీలో చట్ట ప్రకారం రోడ్డు నిర్మాణం 3 మీటర్ల నుంచి 3.75 మీటర్లకు మించి వేయకూడదన్నారు. ఒకే రోడ్డుకు కుడి ఎడమ భాగాలను వేర్వేరు పేర్లు పెట్టి రెండు రోడ్లుగా విభజించి సమాంతరంగా 8 మీటర్ల వెడల్పున రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మార్గంలో ఇప్పటికే మండల పరిషత్ నిధుల నుంచి రూ.10.10 లక్షలు వెచ్చించి ఇదే రహదారిని నిర్మించారని అన్నారు. ప్రస్తుతం ఆ రోడ్డు నామరూపాలు లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఉపాధి నిధులతో రూ.1 కోటి వెచ్చించేందుకు సిద్ధమయ్యారన్నారు. ఈ పనులు రద్దు చేయకుంటే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న నారాయుడు

బార్ తొలగించాలని నిరసన

ప్రజాశక్తి - నిడదవోలు

సుబ్బరాజుపేటలో ఏర్పాటు చేసిన చైతన్య బార్ అండ్ రెస్టారెంట్‌ను వెంటనే తొలగించాలని కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు నిరసన తెలిపారు. బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలం అద్దెకు ఇచ్చిన రాజును మహిళలు అడ్డుకొని, కౌన్సిలర్ పిట్టా పద్మావతి ఆధ్వర్యంలో నిలతీశారు, వెంటనే బార్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ఇక్కడ మద్యం దుకాణాలు బార్లు ఏర్పాటు వల్ల మహిళలు, పిల్లలు చాలా ఇబ్బందులు పడతారని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో రాజు మాట్లాడుతూ తనకు తెలియకుండా బార్ ఏర్పాటు చేశారని, ఆయన స్థలంలో ఏర్పాటు చేసిన చైతన్య బార్ అండ్ రెస్టారెంట్ ఫ్లెక్సీని చింపివేశారు. ఈ ఆందోళనలో కో ఆప్షన్ సభ్యులు డి.రామచంద్రరావు, సుబ్బారావు, రామలక్ష్మి, సత్తెమ్మ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పెరవలి

కానూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కె.హేమరాజు, డాక్టర్ పి.తేజశ్రీ ఆధ్వర్యంలో స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాంగా సోమవారం ఊసులుమర్రులో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా గ్రామం రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. రోగులకు బిపి, సుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమళ్ల నాగలక్ష్మి, ఎంపిటిసి జన్ని వరలక్ష్మీదేవి, కార్యదర్శి సిహెచ్.హర్ష, టిడిపి నాయకుడు ఉప్పలపాటి సత్తిరాజు, జనసేన నాయకుడు వీరమళ్ల రామకృష్ణ, కొత్తూరి అమ్మిరాజు, వైద్యాధికారి పి.తేజశ్రీ వైద్య పరీక్షలు చేశారు.

దశరథ్ కుటుంబ సభ్యులకు అభిరామ్ పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

రాపాక గ్రామానికి చెందిన పెందుర్తి దశరథ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. టిడిపి యువ నాయకులు పెందుర్తి అభిరామ్ సోమవారం రాపాకలో దశరథ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి ధైర్యం చెప్పి , ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పరామర్శిస్తున్న పెందుర్తి అభిరామ్

వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

జిల్లా స్థాయి పిజిఆర్‌ఎస్‌లో 178 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం పిజిఆర్‌ఎస్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తొలిసారిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా డివిజన్ మండల సచివాలయ స్థాయిలో పిజిఆర్‌ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అర్జీల పరిష్కారం చూపే దిశలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి వ్యయ ప్రయాసలకు లోను కాకుండా ఇంటి వద్దనే ఉండి తమ సెల్ ఫోన్ల ద్వారా 1100 టోల్‌ఫ్రీ నంబర్ ఫోన్ చేసి తమ అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ శానిటేషన్ నిర్వహణలో అలసత్వం కూడదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఫుట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి-చాగల్లు

ఈ నెల 11న పెదవేగిలో జిల్లా స్థాయి అండర్ 19 ఫుట్‌బాల్ పోటీల ఎంపికటో స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థినిలు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు 23 తేదీ నుంచి 25వ తేదీ వరకూ సెప్టెంబర్ నెలలో కర్నూలు జిల్లాలో జరగనున్నాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలు శైలజ, వైష్ణవి, సంజన, జ్యోత్స్న, భవాని, జోష్ణవి, రమ్య శ్రీవల్లిని పాఠశాల హెచ్ఎం వి.వాసవి, ఎస్ఎంసి చైర్మన్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

జట్టుకు ఎంపికైన ఫుట్‌బాల్ క్రీడాకారులు

ఎంపిడిఒ నాగార్జున బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి ఎంపిడిఒగా నాగార్జున రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అన్నమయ్య జిల్లాలో డిప్యూటీ ఎంపిడిఒగా పని చేసి ప్రమోషన్‌పై నాగార్జున రావు ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి రాజారావు, ఎఒ శాంతి పలువురు పంచాయతీ కార్యదర్శులు నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

విఆర్‌ఒ, విఆర్‌ఎలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తమపట్నం విఆర్‌ఒ, నందేశ్వరరావు, విఆర్‌ఎలు తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన నల్లూరి హరిబాబు డిప్యూటీ ఎంపిడిఒ మూర్తికి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నల్లూరి హరిబాబు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. సమర్పించారు. కౌలు రైతులకు కార్డులు జారీ చేసేందుకు వారు లంచం డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. గ్రామకంఠంలో ఏర్పాటు చేసుకున్న చిల్లర దుకాణాల యజమానుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపిడిఒ తెలిపారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

పరమట హరీష్ (ఫైల్)

అమలాపురం మండలం వన్నె చింతలపూడి గ్రామం అంబేద్కర్ నగర్‌కి చెందిన పరమట హరీష్ 12 రోజులుగా కనపడంలేదు. ఈ మేరకు సోమవారం అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అన్ని ప్రాంతాలలో కుటుంబ సభ్యులు హరీష్ ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ఇంటినుంచి వెళ్లిపోయినప్పుడు తను సిమెంట్ కలర్ షర్ట్, లైట్ బ్లూ ఫాంట్ ధరించడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆచూకీ తెలియకపోవడంతో అమలాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. హరీష్ ఆచూకీ తెలిస్తే 9676724414, 9133744953, 9652330933 ఈ నెంబర్లకు సమాచారం తెలియజేయాలనీ కుటుంబ సభ్యులు కోరారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సీతానగరం గ్రామానికి చెందిన పెంటా అప్పారావు (61) కోరుకొండ మండలం నుంచి వస్తూ మార్గమధ్యంలో కోటి గ్రామ శివారులో చెరువు వద్ద బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులకు విషయం తెలిసి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వా సుపత్రికి కోరుకొండ పోలీసులు తరలించారు.

దాడి కేసులో యువకునికి రిమాండ్

ప్రజాశక్తి - సీతానగరం

మునికూడలి గ్రామానికి చెందిన నరుకుర్తి రామలక్ష్మి, ఆమె భర్తపై దాడి చేసిన కేసులో నిందితుడు ఇండిగుమిల్లి ప్రసాద్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ రాజమండ్రి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 21న అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు. మునికూడలికి ప్రసాద్, అదే గ్రామానికి చెందిన రామలక్ష్మి, ఆమె భర్తతో దురుసుగా ప్రవర్తించడమే కాక వారిపై దాడికి పాల్పడ్డాడు. దీంతో నిందితుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి-రాజమండ్రి జాతీయ రహదారిపై సోమవారం రెండు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఒక ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. అతనిని ఆసుపత్రి తరలించారు. యర్నగూడెం వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుండి మరో లారీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి గాయపడ్డాడు మండలంలోని దుద్దుకూరు వద్ద హైదరాబాదు నుంచి రాజమండ్రి దానిమ్మ కాయల లోడుతో వెళుతున్న మినీ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో పడింది. వ్యాన్‌లో డ్రైవరుతో పాటు మరొక వ్యక్తి ఉన్నాడు. వారు సురక్షితంగా బయటపడ్డారు ఈ సంఘటనతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

పుట్టినరోజు వేడుకలకు డెకరేషన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కోమటికుంటలో సోమవారం చోటు చేసుకుంది. కరిచర్లగూడెంకు చెం దిన సింగలూరి వీరబాబు (19) కుటుంబ పోషణ కోసం కూలి పనులు చేస్తుంటాడు. కోమటికుంటలో పుట్టినరోజు వేడుకలకు సంబంధించి డెకరేషన్ చేసేందుకు వెళ్ళాడు. డెకరేషన్ చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాకుకు గురై మృతి చెందాడు. కుటుం బాన్ని పోషించే పెద్దదిక్కు అయిన వీరబాబు మృతి చెందడంతో తల్లి, సోదరుడు కన్నీరుమున్నీరుగా విలపించారు.

సారా విక్రయాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - గోపాలపురం

సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. సోమవారం చేసిన నాటు సారా స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండలంలోని నందిగూడెం గ్రామ శివారు కొండపై ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 50 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని 2 డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లపు ఊట, తయారీ కేంద్రాన్ని పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు.

ఇసుక రవాణాలో రూ.30 లక్షల మోసం

ప్రజాశక్తి - కొవ్వూరు

కుమారదేవం ఇసుక స్టాక్ పాయింట్ నుంచి విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో హౌసింగ్ కార్పొరేషన్‌కు ఇసుక సరఫరా చేసిన గూడపాటి రాజశేఖర్ అనే వ్యక్తిని మోసగించి సుమారు రూ.30 లక్షలు కాజేసినట్లు సోమవారం ఫిర్యాదు చేసినట్టు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. రాజశేఖర్ కుమారదేవం ఓపెన్ శాండ్ రీచ్ నుంచి ఇసుకను స్టాక్ పాయింట్ ద్వారా ప్రభుత్వ హౌసింగ్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తున్నారు. స్టాక్ పాయింట్ వద్ద భీమవరం పట్టణానికి చెందిన కునుపూడి శ్రీనివాస్ గుమస్తాగా పని చేస్తున్నారు. ఆయన అల్లుడైన పంపన గణపతిని రాజశేఖర్‌కు పరిచయం చేశారు. లారీ ఉందని చెప్పి గణపతికి ఇసుక రవాణా పని అప్పగించారు. ప్రతిరోజూ స్టాక్ పాయింట్‌ను సాయంత్రం 6 గంటలకు మూసివేసిన తర్వాత శ్రీనివాసు అతని అల్లుడు సుమారు రూ.6,47,881.92 విలువైన 196 ట్రిప్పుల ఇసుకను తరలించుకుపోయారని రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. ఇసుక రవాణా చేస్తానని గణపతి మరో రూ.8 లక్షలు అడ్వాన్సుగా, కుటుంబ అవసరాల నిమిత్తం లారీని అగ్రిమెంట్ చేసుకుని రూ.15 లక్షలు తీసుకున్నట్టు తెలిపారు. మొత్తం సుమారు రూ.30 లక్షల వరకూ మోసం చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పారదర్శకత కోసమే ఇ-పాస్ మిషన్లు

ప్రజాశక్తి - అమలాపురం

కొత్త ఇ-పాస్ మిషన్లు పనితీరు ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమయస్ఫూర్తి, కచ్చితమైన సేవలను అందించడంలో ప్రధానపాత్ర పోషిస్తాయని జెసి టి.నిషాంతి తెలిపారు. సోమ వారం ప్రజా వేదిక కార్యక్రమంలో ఆమె కొత్త ఇ-పాస్ మిషన్లు డీలర్లకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇ-పాస్ మిషన్లు డిజిటల్ వెయింగ్ స్కేల్‌తో సమ్మిళితమయ్యా యన్నారు. ఇ-పాస్ మిషన్ మానవీయ తప్పులను నివారించడం ద్వారా ఖచ్చితమైన విధంగా రేషన్ పంపిణీని నిర్ధారిస్తాయన్నారు ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత టెర్మినల్, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్‌ఫేస్, బలమైన డేటా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉన్నాయని అన్నారు. కార్డుదారులు వస్తే, వారి ఆధార్ డేటాను ఉపయోగించి బయోమెట్రిక్ స్కానింగ్ ద్వారా ధ్రువీకరణ జరిపి, కేవలం అర్హత ఉన్న వారు మాత్రమే రేషన్ పొందగలుగుతారన్నారు. ప్రతి ట్రాన్సాక్షన్ రియల్ టైంలో ఇవ్వబడు తుందన్నారు, రేషన్ పంపిణీ ఖచ్చితంగా నమోదు అవుతుందనీ, అవినీతి, మానవీయ లోపాలను తగ్గిస్తుందన్నారు పారదర్శకత జవాబుదారీతనం పెరిగి, పిడిఎస్ నెట్‌వర్క్‌లో నిల్వల నిర్వహణ మెరుగవుతుందన్నారు. కేంద్రీకత ఆధారిత పాతడేటా ద్వారా స్మార్ట్ రేషన్ డేటా రియల్ టైం విశ్లేషణకు, ప్రభుత్వ ప్రత్యక్ష లబ్ధి బదిలీకి ఉపయోగపడుతుందన్నారు. ఇ-పాస్ మిషన్ ద్వారా రేషన్ చెల్లింపు మెరుగవుతుందని కార్డుదారుని ఎంపికలో సౌలభ్యం, జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ఉద్యోగుల పరంగా పారదర్శకత, సురక్షిత, వేగవంతమైన పంపిణీ క్రమాన్ని ఈ మిషన్ కలిగి ఉందన్నారు. ప్రస్తుత కొత్త రకం ఈపాస్ మిషన్లు రేషన్ పంపిణీని డిజిటల్ మార్గంలో మెరుగు పరిచే టెక్నాలజీగా అభివద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.మాధవి, జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ పి.శ్రీనివాస్, ఉప తహాశీల్దార్లు భారతి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇ-పాస్ మిషన్లు పంపిణీ చేస్తున్న జెసి టి.నిషాంతి

టి.కొత్తపల్లి ఆసుపత్రి ఎదురు గా వైద్య సిబ్బంది ధర్నా

ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ఇబ్బందులకు గురిచేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టి.కొత్తపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం వైద్య అధికారులు, సిబ్బంది ధర్నా నిర్వహించారు. వారు విలేకర్లతో మాట్లాడుతూ నిత్యం ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రతిరోజూ ఇష్టానుసారంగా మత్తు పానీయాలు సేవించి తరచూ తమతో వాగ్వాదానికి దిగుతున్నారని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న విలువైన సామగ్రి సైతం ధ్వంసం చేశారని వైద్య అధికారులు, సిబ్బంది స్పష్టం చేశారు. సిబ్బంది పై దాడులు చేయడం, తగాదాలు పడటం , అమానుషంగా ప్రవర్తించడంతో పాటు పలురకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనలకు బాధ్యులైన అందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని పై అధికారులకు రాత పూర్వకం ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

పలుచోట్ల వైద్యశిబిరాల నిర్వహణ

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా సోమవారం పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు నిర్వహంచారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. **కొత్తపేట:** స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మహిళలకు సోమవారం మోడేకుర్రు శివారు గొలకోటివారిపాలెం స్కూల్ వద్ద ఏర్పాటుచేసి వైద్యశిబిరంను గ్రామసర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి ప్రారంభించారు. అవిడి పిహెచ్ సి వైద్యాధికారి డా.శ్రీవిద్య గ్రామంలో 150 మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు బొక్కా వెంకటకుమార్, గ్రామ నాయకులు గోలకోటి యేసు, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, కోటిపల్లి పండు, చిలకలపూడి తాతాజీ, గోలకోటి జగన్‌మోహన్, అవిడి పిహెచ్‌సి సూపర్‌వైజర్లు, ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** ఎదుర్లంక గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా సుమారు 150మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. జి.వేమవరం పిహెచ్‌సి అధికారి డాక్టర్ అలేఖ్య సర్పంచ్ ముదునూరి పద్మ, కృష్ణార్జున రాజు,హెచ్ఎస్ శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పి రాణి, ఎఎన్ఎం, హెల్త్‌అసిస్టెంట్ పాల్గొన్నారు. **ఆలమూరు:**మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సిల పరిధిలో మడికి, కలవచర్ల గ్రామాల్లో వైద్యాధికారులు ఎన్,లక్ష్మీ స్నేహ, డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి, ఐసిడిఎస్ అధికారులు సమకూర్చిన పౌష్టికాహారాన్ని, కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, సర్పంచులు ఉండ్రాజపు లక్ష్మీ మౌనిక చిన్న, వడ్డీ వెంకన్న, నేతలు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి కష్ణ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి.ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ ఆరోగ్య సేవలు అందజేశారు. మహిళలకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమములో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.నాని బాబు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ల్యాబ్ టెక్నీషియన్ అలీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి, సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** మహిళల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతి పేర్కొన్నారు ఈదరాడలో వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి విఆర్‌కె.రాజు, పి హెచ్‌సి వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలం లోని హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 185 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సందీప్ నాయుడు తెలియజేశారు.

సాధారణ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

ఎఎంసి సాధారణ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ 3వ సాధారణ సమావేశం ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత మూడు నెలలు జమా ఖర్చులు వివరాలు, చెక్ పోస్టులు నిర్వాహణ, నూతన మార్కెట్ కార్యాలయం కొరకు స్థల సేకరణ, ఉప్పలగుప్తం లో కడుతన్న కొత్త గొడౌన్ల పనులు పురోగతి ఎంతవరకు వచ్చాయో తదితర అంశాలపై చర్చించారు. గత సమావేశంలో శాసనసభ్యులు ఆనందరావు సూచనల మేరకు చెక్ పోస్టులు కొన్ని మార్పు చేశామనికార్యదర్శి తెలిపారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ పరమట చిట్టిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవితం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఆరు నెలల శిశువు నుంచి వృద్ధుల వరకు పోషకాహారం తీసుకో వడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని ఎంపిడిఒ సిహెచ్.రవి కుమార్‌వర్మ అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రవరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థూలకాయ నివారణ, చెక్కెర, వంటనూనె వినియోగంపై నియంత్రణ ఉండాలన్నారు. సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు విరివిగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్ పరిశుభ్రత కోసం కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

రైల్వే ప్రాంగణాలు, రైల్వేస్టేషన్‌ల పరిశుభ్రత కోసం కృషి చేయాలని రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ కోరారు. సోమవారం స్వచ్ఛతాహీ సేవా మహోత్సవం కార్యక్రమంలో రైల్వే స్టేషన్లో వ్యర్థాలతో ఆకర్షణీయమైన కృత్యాలు, వస్తువుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యర్థాల నుంచి వర్మి కంపోస్ట్ తయారీ, మొక్కల పెంపకం వంటి అంశాలను స్టేషన్ మేనేజర్ రమేష్ వివరించారు.

కలెక్టర్ మహేష్‌కుమార్‌కు మొక్క అందజేస్తున్న లతేంద్ర వర్మ

సామాజికవేత్త లతేంద్రకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి- రాజోలు

ఎన్నో స్వచ్ఛంద సేవలు అందించి అందరికీ మార్గదర్శకునిగా ఉంటున్న రాజోలు మండలానికి చెందిన సామాజిక వేత్త ముదునూరి లతేంద్ర వర్మను కలెక్టర్ మహేష్ కుమార్ సోమవారం తన చాంబర్‌లో అభినందించారు. ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు లతేంద్రవర్మ చేస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు. ట్రస్ట్ ద్వారా రూ.15 లక్షలతో రాజోలు బాలికల సమీకృత వసతి గృహం అధునికీకరణ పనులు, మరలా రూ.కోటితో రాజోలు ఎస్‌సి బాలుర వసతి గృహ నిర్మాణం తమ ట్రస్ట్ ద్వారా చేపట్టాలనుకోవడం హర్షణీయమన్నారు. లతేంద్ర నిర్వహిస్తున్న ట్రస్ట్‌కు ప్రభుత్వ పరంగా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. లతేంద్ర చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు.

ఘనంగా దసరా ఉత్సవాల ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలో పలు గ్రామాలలో దేవీ నవరాత్రుల మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కపిలేశ్వరపురం దేవిసెంటర్ సమీపంలో శ్రీదేవి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి సన్నిధిలో ఆలయ సహాయకమిషనర్ సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారిని ఆదిలక్ష్మి అలంకరణతో, పెదపట్నం లంక కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సింగంశెట్టి సత్యనారాయణ రామలక్ష్మి దంపతులచే కలశస్థాపన చేశారు. నగరం, మామిడికుదురు, కరవాక, గోగనమఠం, మొగలి కుదురు గ్రామాలలో నవరాత్ర ఉత్సవాలు ప్రారంభించారు.యాత్రికులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో జెసి తనిఖీ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఏరియా ఆసుపత్రిని సోమవారం జెసి టి.నిషాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంతకాలు చేసి గైరాజరవుతున్న డాక్టర్లను జెసి గుర్తించారు. ఆమె ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టి రప్పించి సంతకం చేసి వెళ్లిపోయిన డాక్టరుల గైర్హాజర్ తీరును గుర్తించారు. సూపరింటెండెంట్, ఆర్ఒలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ల తీరు మార్చుకోవాలని హితవు పలికారు. అన్ని వార్డులు కలియ తిరిగి రోగులను ఆరా తీశారు. ఆసుపత్రి శానిటేషన్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే అందరిపై చర్యలు తప్పవంటూ ఆమె హెచ్చరికలు జారీ చేశారు. సుమారు గంటపాటు ఆమె ఈ తనిఖీలు నిర్వహించారు. ఆమె వెంట తహాశీల్దార్ అశోక్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అయినవిల్లి, అంబాజీపేట మండలాలను అమలాపురంలో కలపాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

అయినవిల్లి, అంబాజీపేట మండలాలను అమలాపురం డివిజన్‌లో కలపాలని పి.గన్నవరం నియోజకవర్గ కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ రెండు మండలాలు కొత్తపేట డివిజన్‌లో ఉండడం వల్ల 20 కిలోమీటర్ల దూర భారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురం డివిజన్ రెండు మండలాలకు గాను ఐదు కిలోమీటర్ల లోపు పరిధిలో ఉండుటచే ప్రజలకు అన్ని విధాలా సౌకర్యాలు ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

దోమల లార్వా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మగటపల్లిలో దోమల లార్వా నిర్మూలనకు సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఎబేట్ పిచికారీ చేయించారు. గ్రామంలో ఎస్‌టి కాలనీ, కండే ళ్ళ వారి మెరక, హైస్కూల్ రోడ్ ప్రాంతాలలో మురుగునీటి నిల్వలలో దోమ లార్వా నిర్మూలనకు ఎబేట్ స్ప్రే చేయించామని కార్యదర్శి పరమేశ్వరి తెలిపారు. ప్రజలందరూ పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు కార్యక్రమంలో శ్రీను, ఎఎన్ఎం.రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు

జిఎస్‌టి తగ్గింపు అన్ని వర్గాలకూ మేలు

ప్రజాశక్తి - అమలాపురం

జిఎస్‌టి తగ్గింపు నిర్ణయం పేదలతో పాటు అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని ఎంపీ గంటి హరీష్ మాదుర్ అన్నారు. సోమవారం అమలాపు రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిఎస్‌టి తగ్గింపు నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ హరీష్ ధన్యవాదాలు తెలియజేశారు. జిఎస్‌టి సంస్కరణలు అమలులోకి వచ్చిన కారణంగా నిత్యావసర వస్తువుల ధరలపై 18 శాతం నుంచి 5 శాతం చేయడం వల్ల వివిధ వర్గాల వారికి ఖర్చుల భారం తగ్గుతుం దన్నారు.

గన్నవరపు శ్రీనివాసరావు సత్కరిస్తున్న రామారావు

పి.గన్నవరం వైసిపి కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావును కలిసిన రామారావు

ప్రజాశక్తి - అయినవిల్లి

వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా నియమితులైన చేట్ల రామారావు పి.గన్నవరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావును సోమవారం ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. తనను గుర్తించి ఈ పదవి వచ్చేలా కషి చేసినందుకు శ్రీనివాసరావును దుశ్శాలు వాతో సన్మానించి బొక్కే ఇచ్చి రామారావు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వైసిపి అయినవిల్లి మండలం కమిటి అధ్యకులు మేడిశెట్టి శ్రీనివాసరావు, పి.గన్నవరం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు కుడుపూడి రామకృష్ణను రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అయినవిల్లి మండల యూత్ అధ్యక్షుడు కుసుమ వెంకటరమణ, విలస గ్రామశాఖ అధ్యక్షుడు దేవాబత్తుల గంగాధర్, సత్తాల సత్య నారాయణ, దూళి శ్రీను, ఉందుర్తి మణి, వార్డు మెంబెర్ జుత్తుక సత్యనారాయణ, మానేపల్లి గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఉండ్రాజవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సొసైటీ సభ్యుడు వెంకటేశ్వరరావుకు పరామర్శ

ప్రజాశక్తి - కొత్తపేట

మండల పరిధిలో బిల్లకూరు శివారు ఎలిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ సభ్యులు ఎలిసెట్టి వెంకటేశ్వరరావు తండ్రి యేలిసెట్టి సత్యనారాయణ(103) ఇటీవల మృతి చెందారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాసరావు సోమవారం వెంకటేశ్వరరావును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శతాధిక వృద్ధుడు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులుఅర్పించారు. శ్రీనివాసరావు వెంట యేలిశెట్టి సత్తిబాబు, శివ, గ్రామస్తులు ఉన్నారు.

ప్రయివేటు కళాశాలల బంద్ విజయవంతం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆర్‌టిఎఫ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేసిన బంద్ విజయవంతమైంది. రాష్ట్ర ప్రయివేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ పిలుపుమేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం డిగ్రీ కళాశాలలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎకెఎన్‌యు కాలేజెస్ యూనియన్ మాజీ అధ్యక్షులు కెవిఆర్ఎన్.నరసింహారావు, కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, కె.ప్రవీణ్, చౌడే జాన్ పాల్, మద్దింశెట్టి రాంబాబు, పలు ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

PASSPORT MISSING

I, Perumalla Srinivas, S/o Nageswara Rao, D.No.3-19, Near Vinayaka Temple, Sankarapuram, Nidadavole Mandal, East Godavari District, I lost my Passport No.P2272337 while traveling from My home to Xerox Center near Bus Stand, Nidadavole. If any one found please call: 96662 93001.

పురపాలక సంఘ కార్యాలయం, తుని

ఆర్.ఒ.సి. 63/2000-ఎ2 తేది.22-09-2025

బహిరంగ వేలము నోటీసు

తుని పురపాలక సంఘ ఆధీనములో గల జి.ఎన్.టి. రోడ్డు యందు ఎస్.ఆర్.కె. షాపింగ్ కాంప్లెక్స్‌లలో గల షాపు నెం. ఎ1 నుండి ఎం21 వరకు గల షాపు రూములు మరియు శ్రీనివాసా థియేటర్ ఎదురుగా గల మున్సిపల్ షాపు నెం. 108 నుండి 113 వరకు, 115 నుండి 122 వరకు, మరియు గడ్డి మార్కెట్ యందు 85 నుండి 92 వరకు గల షాపులు గరిష్ట లీజు కాలపరిమితి 25 సం॥లు పూర్తి అయినందున సదరు షాపులు లీజు పొందు హక్కు కొరకు షాపు రూములను తేది. 24-09-2025 ఉదయం గం॥ 11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి / రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వార్లను గానీ లేదా సంబంధిత గుమాస్తా వారిని గాని కార్యాలయ పని వేళల యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- **కమిషనరు,** తుని పురపాలక సంఘం

సమస్యల పరిష్కారం కోరుతూ న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఎ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. స్థానిక బార్ అసోసియేషన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కలెక్టరేట్ వరకూ సాగింది. ధర్నా అనంతరం జెసి రాహుల్‌మీనాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డెత్ బెన్ఫిట్ ఫండ్ కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఇండియన్స్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఎ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్టేట్ బార్ కౌన్సిల్ విఫలమయ్యాయని ఆరోపించారు. అర్హులైన న్యాయవాదులకు రూ.10లక్షలు ఆరోగ్య బీమా కార్డులు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేలు చొప్పున ఐదేళ్ళ పాటు స్టైఫండ్ తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎల్ఎ జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరిరావు, జిల్లా మహిళా కన్వీనర్ డాక్టర్ వై.వసంతకుమారి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ఐఎల్ఎ నాయకులు పిల్లి శ్రీనివాస్‌గౌడ్, మంగం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేశవ స్వామి ఆలయ ఛైర్మన్‌గా నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి గ్రామంలో శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి ఆలయ నూతన పాలక మండలి ఛైర్మన్‌గా మెర్ల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ దేవదాయ శాఖ కమిషనర్ నుంచి సోమవారం ఉత్తర్వులు వచ్చాయి.

CHANGE OF NAME

I, **BONDALA NAGA VEERA DURGA PRASAD,** S/o. Bondala Ramakrishna, D.No. 20-746, Yerra Konda, Dowlaiswaram, E.G. District, A.P., Pin: 533125, I have changed my name from **BONDALA DURGA PRASAD** (Old Name) to **BONDALA NAGA VEERA DURGA PRASAD** (New Name). Hence forth lam being called **BONDALA NAGA VEERA DURGA PRASAD,** S/o. Bondala Ramakrishna, for all purpose.

సర్టిఫికెట్స్ పోయినవి

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, అల్లిపూడి గ్రామానికి చెందిన పెదపాత్రుని హరీష్, S/o. పెదపాత్రుని రామకృష్ణ అను నేను మా గ్రామం అల్లిపూడి నుండి కోటనందూరు బైక్‌పై వెళ్లుతుండగా మార్గం మధ్యలో నా యొక్క పదవ తరగతి మరియు ఇంటర్ సర్టిఫికెట్స్ పడిపోయినవి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

పెదపాత్రుని హరీష్
S/o. రామకృష్ణ
రైస్‌మిల్లు వెనకాల, అల్లిపూడి గ్రామం,
కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా,
సెల్: 9705844182

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు రాజమహేంద్రవరం, మెరక వీధి, డోర్ నెం. 32-10-19 కాపురస్తుడు **లేటు గుండు మల్లేశ్వరరావు గారి కుమార్డు గుండు వెంకటరావు** నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి తన ఇంటి డోర్ నెం. 32-10-19 SRO, రాజమండ్రి తాలూకు **రిజిష్టర్డు దస్తావేజు నెం. 2349/1997, తేది. 30-4-1997** ను తన టూ వీలర్ మోటార్ వెహికల్‌పై **దివి. 18-09-2025 సం॥ము తేదీన ఉదయం సుమారు 11 గం॥లకు** కలర్ జిరాక్స్ తీయు నిమిత్తం దేవీచౌక్, రాజమండ్రికి జిరాక్స్ షాపు వద్దకు చేరసరికి దారిలో పడిపోయినది. ఎంత వెదికినా నా క్లయింటుకు దొరకలేదు. కావున ఈ ప్రకటన వెలువడిన రెండు రోజులలోగా నా క్లయింటుకు సదరు దస్తావేజు అందచేసి తగిన బహుమతిని పొందగలరు. తదుపరి క్లయిమ్‌లు చెల్లనేరవు.

నా క్లయింటు సెల్ నెం:9949375629

అల్లంకి రఘురామ్, అడ్వకేట్
పెద్ద వీధి, జాంపేట
రాజమహేంద్రవరం, సెల్: 9247465589

In the court of the Hon'ble Civil Judge Senior Division, Amalapuram
I. P. No. 22 of 2025

Between:
Remella Srinivasa Visweswara Rao, S/o Gangadghara Ramarao, D.No. 10-1-42, Brahmmanandam Street, Moberlipeta, Amalapuram. ***...Petitioner***

Vs

1. Reddy Satyanarayana, Slo. Satyanarayana Murthy, D.No.3-3-7/1, Near Ramalayam, Narayanapeta, Amalapuram - 533 201.
2. Bandaru Bala Prasad, S/o. Nageswara Rao, 2-32-2, Sankuru Village, Amalapuram Rural Mandal.
3. Yalla Trimurthulu, S/o. Veerraju, D No 1-106, Saibaba temple Area, Uppumilli Village, Kajuluru Mandal, Kakinada Dist
4. Gandrothu Venkataramana, W/o. Srinivasa Rao, D.No. 2-76-2, Sakurru Village, Amalapuram Rural Mandal.
...Respondents

A petition filed by the petitioner U/S 9 & 13 of the Provincial insolvency Act, 1920 praying the Hon'ble Court to declare the 1st respondent as insolvent to annul and cancel the registered Sale Deed Dt 28-06-2025 Doct No 5673 of 2025 executed by 1st respondent for item No 1 of petition B schedule property and also Regd Sale Deed dt 28-6-2025 Doct No 5674 of 2025 in favour of 3rd Respondent covered item No 2 of B schedule property and also Regd Sale Deed dt 28-6-2025 Doct No 5675 of 2025 registered in SRO, Amalapuram in favor of 4th respondent covered under item No 3 of B schedule property and other reliefs and the matter is posted to 07-10- 2025 The respondents and objectors if any are hereby required to appear before this Hon'ble court from **10.30 AM onwards on 07-10- 2025** and file their objections if any, otherwise matter will be decided in favour of the petitioner.

(By court order)

Sri Makireddi Adinarayana Rao,
Amalapuram, Advocate, Vidyut Nagar,
Dt: 19-09-2025, Amalapuram, Cell: 98480 59496